

శ్రీ మందిరం ఆదాయం లెక్కింపు

నగదు : రూ. 5.08.090

బంగారం : 7 గ్రాముల 450 మిల్లీ గ్రాములు

వెండి : 33 గ్రాముల 700 మిల్లీ గ్రాములు

– భువనేశ్వర్/పూరీ



ఉత్సాహంగా పోటీలు

క్రీడల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఆటగాళ్లు రాణించారు.

- 8లో

అనుమానాస్పదంగా బ్యాగ్

భువనేశ్వర్: స్థానిక బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఓ బ్యాగు కలకలం సృష్టించింది. తనిఖీ నిర్వహిస్తుండగా దీన్ని గుర్తించారు. డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ సహకారంతో బ్యాగ్ తనిఖీ చేశారు. అనంతరం ఈ నీలం రంగు బ్యాగ్ సీఐఎస్ఎఫ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పొరపాటున ఒక ప్రయాణికుడు ఈ బ్యాగ్ మర్చిపోయినట్లు గుర్తించారు. అందులో ఎలాంటి ప్రమాదకర వస్తువులు లేవని గుర్తించారు.

న్యూస్‌రీల్

వైద్య శిబిరం



వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డాక్టర్ నాయక్

రాయగడ: జిల్లాలోని కాశీపూర్ సమితి టికిరిలో ఉన్న ఉత్కళ అలూమిన కర్మాగారం ఆధ్వర్యంలో సీఎస్ఆర్‌సీ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నువాగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కర్మాగారం మైన్స్ హెడ్ బిజయ్ చౌహాన్, మెడికల్ అధికారి డాక్టర్ నేత్రానంద నాయక్, డాక్టర్ దేవీ మిశ్రా తదితరులు పాల్గొన్నారు. శిబిరం సమీపంలోని 8 గ్రామాలకు చెందిన 512 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

హోటల్‌లో అగ్నిప్రమాదం



అగ్ని ప్రమాదానికి గురైన రెస్టారెంట్

రాయగడ: స్థానిక గాంధీనగర్‌లోని ఫ్యామిలీ రెస్టారెంట్ అనే హోటల్‌లో శుక్రవారం సాయంత్రం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హోటల్‌లోని కిచెన్‌లో ఉన్న వంటగ్యాస్ లీక్ అవ్వడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో అక్కడ ఉన్న కొన్ని వస్తువులు, సామగ్రీ దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

పోలీసు వాహనాన్ని ధ్వంసం చేసిన దుండగుల అరెస్టు



బొయిపరిగుడ పోలీసు స్టేషన్

జయపురం: పోలీసుల వాహనాన్ని ధ్వంసం చేసిన ముగ్గురు దుండగులను అరెస్టు చేసినట్లు బొయిపరిగుడ పోలీసు అధికారి శనివారం వెల్లడించారు. బొయిపరిగుడ సమితి రామగిరి పోలీసు పంటి పరిధి పుటియగుడ గ్రామంలో సారా తయారు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో శనివారం పోలీసులు ఆ గ్రామంలో దాడి చేసి సారా బట్టీని పగులగొట్టి సారాను పారవేశారు. ఈ సంఘటనలో సారాబట్టీ యజమానిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ గ్రామంలో కొంత మంది పోలీసు చర్యను నిందించారు. పోలీసుల వాహనాన్ని అడ్డుకొని పోలీసులతో వాదించారు. పోలీసులు వారికి నచ్చజెప్పడానికి ప్రయత్నించగా కొందరు యువకులు వాహనాన్ని ధ్వంసం చేశారు. ఈ సంఘటనలో సంతోష్ బిశాయి(22) అభి బిశాయి(31)ఉపేంద్ర బిశాయి(28)లను అరెస్టు చేసినట్లు పోలీసు అధికారి వెల్లడించారు. మరికొంత మంది పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

స్కూటీ నడిపిన బాలుడికి రూ.25వేల ఫైన్



బాలుడు నడిపిన స్కూటీ

జయపురం: ఒక బాలుడు స్కూటీ నడుపుతుండగా పట్టణ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి 9.30 గంటల సమయంలో పోలీసులు పెట్రోలింగ్ జరుపుతుండగా జయపురం కేబీ ఎస్ రోడ్డులో నివాసముంటున్న ఒక వ్యక్తి కుమారుడు స్కూటీ నడుపుతూ పోలీసుల కంట పడ్డాడు. పోలీసులు అతడిని అడ్డగించారు. స్కూటీ పోలీసు స్టేషన్ కు తీసుకు వచ్చి బాలుని తల్లిదండ్రులను పిలిపించి వారికి రూ.25 వేలు జరిమానా కట్టాలని తెలిపినట్లు పట్టణ పోలీసు అధికారి రమణీరంజన్ దొలాయి వెల్లడించారు.

నేవీ డేకు సన్నద్ధత

భువనేశ్వర్: పూరీ సాగర తీరంలో నేవీ డే 2024 వేడుకల్లో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా పోలీసు కార్యాలయం సమావేశం హాలులో డీఎస్పీ ఇతర సీనియర్ అధికారులకు సవివరంగా కార్యాచరణ వివరించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఈ కార్యక్రమం నిర్వహించారు. పర్యటనలో భాగంగా రాష్ట్రపతి శ్రీ జగన్నాథ దేవాలయంలో దర్శన పూజాదులు, గోపబంధు ఆయుర్వేద కళాశాల కార్యక్రమాల్లో పాల్గొంటారు.

గంజాయి క్షేత్రం ధ్వంసం



అడవ పీఎస్ డెంకాబోందో వద్ద గంజాయి వనాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసు సిబ్బంది



గంజాయి మొక్కలను ధ్వంసం చేస్తున్న దృశ్యం

పర్లాకిమిడి: గజపతి జిల్లా మోహన బ్లాక్ అడవ పీఎస్ పరిధిలో డెంకాబోందో గ్రామంలో అక్రమంగా పండిస్తున్న గంజాయి క్షేత్రాన్ని శనివారం ఎస్పీ జితేంద్ర పండా ఆధ్వర్యంలో కాల్చి ధ్వంసం చేశారు. ఎస్పీ చేపట్టిన ఆపరేషన్ గ్రీన్ క్లీన్ పిలుపు మేరకు అడవ పీఎస్ పరిధిలోని కేశరిగుడ ఏజెన్సీ డెంకాబోంగో గ్రామంలో గంజాయి పండిస్తున్నారన్న సమాచారంతో జిల్లా ఎక్సైజ్, పోలీసు అధికారుల ఉమ్మడి దాడుల్లో 41 ఎకరాలలో బ్యాన్ గంజాయి పండిస్తున్న క్షేత్రాన్ని యంత్రాలతో ధ్వంసం చేసినట్టు అడవ పోలీసు అధికారి ప్రశాంతకుమార్ సాహు తెలియజేశారు. బ్యాన్ గంజాయి క్షేత్రంలో దాదాపు 22వేల మొక్కలను కట్ చేయించి వాటిని తగులబెట్టారు. ఈ గంజాయి విలువ మార్కెట్‌లో కనీసం రూ.8 కోట్లు ఉంటుందని ఎస్పీ జితేంద్రనాథ్ పండా తెలియజేశారు.



కేసరిగుడలో ఏపుగా పెరిగిన గంజాయి వనం

ఈదాడుల్లో యస్.ఐ. శుభ్రంత్ కుమార్ పండా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి సాగుపై ఉక్కుపాదం

రాయగడ: జిల్లాలోని పోలీసు, ఎక్సైజ్ అధికారులు గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తున్న సంబంధిత శాఖ అధికారులు, అదేవిధంగా గంజాయి సాగు అవుతున్న ప్రాంతాలను గుర్తించి విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పద్మపూర్ సమితి పరిధి నంద్ర, నువాగడ అటవీ ప్రాంతాల్లో శనివారం దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో 14 ఎకరాల విస్తీర్ణంలో సాగవుతున్న గంజాయిని ధ్వంసం చేవారు. అనంతరం మొక్కలను తగులబెట్టారు.

విమాన సర్వీసులు ప్రారంభం నేడు



జయపురం విమానాశ్రయంలో ఉన్న విమానం

జయపురం: భువనేశ్వర్ నుంచి జయపూర్‌కు ఆదివారం నుంచి విమానయాన సర్వీసులు ప్రారంభమవ్వనున్నాయి. ప్రతి రోజూ రెండు విమానాలు నడుస్తాయని అధికారులు తెలియజేశారు. ఉదయం 6.55 గంటలకు భువనేశ్వర్‌లోని బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 9 సీట్లతో విమానం బయల్దేరి, జయపురం విమానాశ్రయానికి ఉదయం 8.35 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఉదయం 8.55 గంటలకు జయపురం విమానాశ్రయంలో బయల్దేరి 10.30 గంటలకు భువనేశ్వర్ బిజూ పట్నాయిక్ అంతర్జాతీయ విమాశ్రయానికి చేరుతుంది. అలాగే రెండో విమానం భువనేశ్వర్–జయపురం– విశాఖపట్నం, విశాఖపట్నం– జయపురం– భువనేశ్వర్‌ల మధ్య నడుస్తుంది. ఈ విమానం ఉదయం 10.55 గంటలకు భువనేశ్వర్ బిజూ పట్నాయిక్ విమానాశ్రయంలో బయల్దేరి, జయపూర్‌కు మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుతుంది. 20 నిమిషాల తర్వాత 12.50 గంటలకు జయపురం విమానాశ్రయంలో బయల్దేరి విశాఖపట్నం విమానాశ్రయానికి మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుతుంది. అనంతరం అక్కడ 20 నిమిషాల తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు బయల్దేరి, 2.55 గంటలకు జయపురం చేరుతుంది. జయపురంలో మధ్యాహ్నం 3.15 గంటలకు బయల్దేరి 4.40 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది.

పొగాకు నిరోధక చైతన్య ర్యాలీ



సుభద్ర నారాయణ పేటలో పొగాకుపై అవగాహన ర్యాలీ

పర్లాకిమిడి: జిల్లాలో గుసాని సమితి జంగాలపాడు పంచాయతీలో సుభద్రానారాయణ పేటలో పొగాకు నిరోధక చైతన్య అవగాహన ర్యాలీ 2.0ను గురండి స్వస్థ సమితి అధ్వర్యంలో శనివారం జరిగింది. ముఖ్యంగా యువత పొగాకు, తంబాకు సేవనానికి దూరంగా ఉండాలని గ్రామస్తులతో గురండి ఆరోగ్య కేంద్రం ఆయుష్ మెడికల్ డాక్టర్ పూర్ణచంద్ర పాత్రో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో గురండి సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రజా ఆరోగ్య విస్తరణాధికారి మమతా పాఢి, బి.పి.యం. (గురండి) ఎం.ఖగేశ్వరరావు, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



జంగాలపాడులో గ్రామస్తులతో ప్రమాణం చేయిస్తున్న మెడికల్ సిబ్బంది

రెండేళ్లలో ఒడిశా నక్సల్ రహిత రాష్ట్రం: బీఎస్ఎఫ్ ఐజీ

భువనేశ్వర్: రాష్ట్రం మరో రెండేళ్లలో నక్సల్ రహిత రాష్ట్రం అవుతుందని సరిహద్దు భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ చారు ధ్వజ్ అగర్వాల్ తెలిపారు. ఈ మేరకు సన్నాహాలు చురుకుగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో 60 నుంచి 70 మంది మాత్రమే నక్సల్స్ ఉన్నారు. వీరిలో నామమాత్రంగా 6 లేదా 7 మంది ఒడిశా కేడర్ నక్సల్స్. ఈ ప్రాంతంలో ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర ప్రదేశ్ కేడర్ నుంచి నక్సల్స్ చురుగ్గా ఉన్నారు. 2026 సంవత్సరం మార్చి నాటికి ఒడిశాను నక్సల్ రహితంగా మార్చేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో ఏడు జిల్లాలు నక్సల్ ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయని సరిహద్దు భద్రతా దళం ఇన్‌స్పెక్టర్ జనరల్ చారు ధ్వజ్ అగర్వాల్ పేర్కొన్నారు. ఒడిశాలో ఛత్తీస్‌గఢ్ ఆంధ్రా కేడర్లు నక్సల్స్ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నారు. దేశంలోని 38 నక్సల్స్ ప్రభావిత జిల్లాల్లో ఒడిశాలో 7 జిల్లాలు ఉన్నాయి.

మోదీ, అమిత్ షా పర్యటనను వ్యతిరేకించిన కాంగ్రెస్



ఆందోళన చేస్తున్న దృశ్యం

భువనేశ్వర్:

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాష్ట్ర పర్యటనను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. విద్యార్థి కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక లోక్ సేవా భవన్ ముట్టడికి విఫలయత్నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ భవన్ నుంచి లోక్ సేవా భవన్ వరకు ర్యాలీ చేపట్టారు. బారికేడ్లను అధిగమించే ప్రయత్నంలో భద్రతా దళాలతో బాహాబాహీకి దిగారు. దీంతో దిగువ పీఎంజీ కూడలిలో యుద్ధ వాతావరణం నెలకొంది.

ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపు ఈ-మెయిల్

భువనేశ్వర్: ఖలిస్తానీ ఉగ్రవాది గురు పత్వంత్ పన్నూన్ స్థానిక పాత్రికేయునికి బెదిరింపు ఈ-మెయిల్ పంపాడు. ఈ ఘటనపై క్రైమ్ బ్రాంచ్ సైబర్ సెల్ దర్యాప్తు చేపట్టింది. క్రైమ్ బ్రాంచ్ బృందం సీనియర్ జర్నలిస్ట్ అక్షయ్ సాహు కార్యాలయంలో మెయిల్ ప్రామాణికత గురించి ఆధారాలు సేకరించింది. ఒడియా, ఇంగ్లిష్‌లో వచ్చిన రెండు మెయిల్స్‌ను క్రైమ్‌బ్రాంచ్ బృందం పరిశీలించింది.

ఈ రోజు ఉదయం 9.40 గంటలకు, సీనియర్ జర్నలిస్ట్ అక్షయ్ సాహుకు పన్నూన్ బెదిరింపు మెయిల్ పంపాడు. ఈ మెయిల్ చూసి అక్షయ్ కమిషనరేట్ పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం క్రైమ్ బ్రాంచ్ సైబర్ సెల్ ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ-మెయిల్ పంపిన వారి ముసుగు తొలగించే దిశలో క్రైమ్ బ్రాంచ్ సైబర్ సెల్ లోతుగా అధ్యయనం చేస్తుంది. ప్రధానంగా ఈ మెయిల్ ఉగ్రవాది ప్రత్యక్షంగా పంపాడా? దీని వెనుక వేరు ఎవరున్నారా? మెయిల్ ఎక్కడ నుంచి వచ్చింది? ఐపీ అడ్రస్ వివరాలు కోసం క్రైం బ్రాంచ్ దర్యాప్తు ప్రారంభించింది.

అలాగే ఖలిస్తానీ టెర్రర్ గ్రూప్ పంపిన బెదిరింపు సందేశాల థంబ్ నెయిల్స్ ఒడియాలో తీయడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై క్రైమ్ బ్రాంచ్ సైబర్ సెల్ కూడా చర్యలు చేపట్టింది. విదేశాల్లో ఉంటూ రాష్ట్రంలో ఖలిస్తాన్ టెర్రరిస్టుల స్లిపర్ సెల్ కొనసాగుతోందా? ఇలా వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనపై క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాత మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనేది తేలనుంది. మెయిల్ ఒడియాలో ఉంది, విచారణ తర్వాత నిజం తెలుస్తుందని దర్యాప్తు బృందంలో ఓ అధికారి తెలిపారు.

ఈ మెయిల్ సందేశం

సీనియర్ జర్నలిస్ట్ అక్షయ్ సాహుకు ఖలిస్తాన్ ఉగ్రవాది శనివారం బెదిరింపు ఆడియో ఈ-మెయిల్ పంపడం తీవ్ర కలకలం రేపింది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ పన్నూన్ స్థానిక బిజూ పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకున్నాడు. శనివారం సాయంత్రం నుంచి స్థానిక విమానాశ్రయం నుంచి విమానాలను తీసుకోవద్దని ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూన్ ఈమెయిల్ ఆడియో సందేశంలో హెచ్చరించాడు. అంతేకాకుండా డీజీపీ సదస్సును నిర్వీర్యం చేస్తానని బెదిరింపు సందేశం జోడించాడు. ఈ సదస్సులో ఖలిస్థానీ పతాకం ఏర్పాటు చేసిన వారికి రూ. 25 లక్షల నగదు పురస్కారం ప్రకటించాడు.

తెలింగిరి డ్యామ్‌లో తగ్గుతున్న నీటి మట్టం



తెలింగిరి డేమ్ నుండి నీరు లీక్ అవుతున్న దృశ్యం

జయపురం: జయపురం సబ్‌డివిజన్ బొరిగుమ్మ సమితిలో బృహత్తర సాగునీటి ప్రాజెక్టు జలాశయం నీటి మట్టం తగ్గుతోంది. 17 రోజుల కిందట తెలింగిరి లీక్ మొదలైన సంగతి తెలిసిందే. జలాశయం నుంచి ప్రతి సెకండ్‌కు 2.02 క్యూసెక్‌ల నీరు చేరుతుండగా ప్రతి సెకెన్‌కు 29.09 క్యూసెక్కుల నీరు లీకేజ్ ద్వారా బయటకుపోతోంది. జలాశయం గరిష్ఠ నీటి మట్టం 633 మీటర్లు కాగా కనిష్ఠ నీటి మట్టం 613 మీటర్లు. ప్రస్తుతానికి జలాశయంలో నీటి మట్టం 624.07 మీటర్లు ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ స్థితిలో మరో 11.07 మీటర్ల నీరు తగ్గితే తెలింగిరి జలాశయం ఎండి పోతుందని అధికారుల భావిస్తున్నారు. జలాశయం నీరు ఖాళీ అయ్యాకనే మరమ్మతులు సాధ్యమవుతాయని నిపుణులు ఇప్పటికే వెల్లడించారు. తెలింగిరి జలాశయం ఎండిన తరువాత మరమ్మతు పనులు జరుగుతాయని, రబీ సీజన్‌కు నీరు లభించదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బొలంగీర్ భీమా భోయ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ క్యాంపస్‌లో పేలుడు

భువనేశ్వర్: బొలంగీర్ భీమా భోయ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ (బీబీఎంసీహెచ్) క్యాంపస్‌లో పేలుడు సంభవించింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పేలుడు సంభవించినట్లు భావిస్తున్నారు. ఈ దుర్ఘటనలో ఎలాంటి ప్రాణ హాని సంభవించలేదని అధికార వర్గాలు తెలిపాయి. శుక్రవారం రాత్రి ఆస్పత్రి సర్జరీ వార్డు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభంపై పేలుడు సంభవించింది. దీంతో రాత్రంతా ఆస్పత్రి అంధకారంలో కొట్టుమిట్టాడింది. సుమారు 24 గంటలకు పైగా విద్యుత్ అంతరాయం ఆస్పత్రిలో కార్యకలాపాలకు ఆటంకం కలిగించింది. శస్త్ర చికిత్స వంటి క్లిష్టమైన కార్యకలాపాలు మొబైల్ ఫోన్ లైట్లతో గట్టెక్కించారు.

సేవా పేపర్ మిల్లు మూతబడనుందా..?



ప్యాక్ చేసిన పరికరాలు



పాలిథీన్‌తో ప్యాక్ చేసిన యంత్రాలు

జయపురం: జయపురం సబ్ డివిజన్‌లో ఏకైక పరిశ్రమ సేవా పేపరుమిల్లు నిరవధికంగా మూత పడుతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం నుంచి మిల్లులో వివిధ యంత్రాలు, మోటార్లపై ప్లాస్టిక్ జోరీలు కప్పుతున్నారని సేవా పేపరు మిల్లు ప్రథమ యూనియన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ మహంతి శనివారం వెల్లడించారు. సమీప కాలంలో మిల్లు తెరిచే యోచన లేకనే యాజమాన్యం యంత్రాలను ప్లాస్టిక్ జోరీలతో కప్పుతున్నట్లు ఆయన చెబుతున్నారు. గత జూలై నెల నుంచి మిల్లులో పేపరు ఉత్పత్తి నిలిచిపోయిందని, జూలై 1 నుంచి విశ్రాంత కార్మికులు పేపరు మిల్లు గేటు ముందు ఆందోళన జరుపుతున్నారని, అయినా మిల్లు నడిపేందుకు, కార్మికుల, విశ్రాంత కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం దృష్టి సారించడం లేదని ఆయన మండిపడ్డారు. మిల్లు ఎప్పుడు నడుస్తుందో యాజమాన్యం చెప్పటం లేదని కంపెనీ ప్రధాన చీఫ్ అక్యుపేయర్ పదవి పరివర్తన చెందాల్సి ఉందని, అంటీ కంపెనీ యాజమాన్య పరివర్తన కోసం మే నెల 30 వ తేదీన బిజినేస్ ట్రాన్స్‌ఫర్ అగ్రిమెంట్ అయిందని ఆ అగ్రిమెంట్ అమలు చేయాల్సి ఉందన్నారు. ఏ విషయం స్పష్టంగా యాజమాన్యం చర్చించడం లేదని మహంతి విమర్శించారు. మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు గత 5 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని, విశ్రాంత కార్మికుల సమస్య అత్యంత దయనీయమని మహంతి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం కలుగ జేసుకొని అన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కార్మిక నేత మహంతి డిమాండ్ చేశారు.

గజపతి జిల్లాలో చిరుజల్లులు

పర్లాకిమిడి: నైరుతి బంగళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గజపతి జిల్లాలో మోహనా, పర్లాకిమిడిలలో చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో గుసాని సమితిలో కోర్సండ, ఉప్పలాడ, కత్తలకవిటి, రాసూరు గ్రామాల్లో రైతులు ధాన్యం కుప్పలపై టార్పలిన్లు కప్పుతూ పండిన పంటను కాపాడుకుంటున్నారు. ధాన్యం కోతల సమయంలో అకాల వర్షాలు పడుతుండటంతో నష్టపోతామని గుబులుగా ఉన్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఇప్పటివరకూ రైతుల వద్ద నుంచి ప్రభుత్వ అధికారులు ధాన్యం కోనుగోళ్లు చేపట్టలేదు.



పర్లాకిమిడి: గుసాని సమితిలో వరికుప్పలపై టార్పలిన్ కప్పుతున్న రైతు

ఘనంగా అయ్యప్ప పడి పూజ

పర్లాకిమిడి: స్థానిక పురపాలక పరిధిలోని మార్కెట్ వీధి వద్ద శనివారం అయ్యప్ప మాలధారణ భక్తులు కన్నెస్వాములు పడి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్లాకిమిడి ఎమ్మెల్యే రూపేష్ కుమార్ పాణిగ్రాహి విచ్చేసి అయ్యప్పభక్తుల ఆతిథ్యం స్వీకరించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొని భజనలు చేశారు. ఈ ఏడాది మాలధారణ చేసే అయ్యప్ప స్వామి భక్తుల సంఖ్య పెరిగింది.

అటవీ ప్రాంతంలో అస్థిపంజరం లభ్యం

కొరాపుట్: అటవీ ప్రాంతంలో మనిషి అస్థిపంజరం లభ్యమైంది. ఇది కొరాపుట్ జిల్లా నందపూర్ సమితి పాడువా పోలీస్‌స్టేషన్ పరిధిలో కులాబీర్ గ్రామ పంచాయతీ బొడిగాపుట్ గ్రామానికి చెందిన దన హంతల్ (23)దిగా గుర్తించారు. గ్రామానికి మూడుకిలో మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో డబాపుట్–లులు పుట్ కొండల మధ్య లభించింది. నాలుగు నెలల క్రితం ధన హంతల్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పాడువా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనేక చోట్ల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా అటవీ ప్రాంతంలో పశువుల కాపర్లు మానవ అస్థి పంజరం విడిభాగాలు చూసినట్లు ప్రచారం జరిగింది. ఆ నోటా ఈ నోటా పడి చివరికి మృతుని కుటుంబీకులకు తెలిసింది. దీంతో గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఉన్న చెప్పులు, టవల్ ఆధారంగా అస్థిపంజరం దన హంతల్‌గా గుర్తించారు. అనంతరం పాడువా పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు, ఫోరెన్సిక్ టీం అక్కడి కి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి దన హంతల్ మృతి చెంది ఉంటాడని కుటుంబీకులు అనుమానిస్తున్నారు.



అస్థిపంజరం విడిభాగాలు

క్లుప్తంగా

హారతి ఇస్తూ వృద్ధురాలు మృతి


సీతారత్నం (ఫైల్)

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని చౌకబజారులో నివసిస్తున్న 81 ఏళ్ల వృద్ధురాలు కర్పూర హారతి ఇస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని శనివారం మృతిచెందింది. రెండో పట్టణ సీఐ ఈశ్వర రావు తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి ఎం.ఎస్.ఎన్.మూర్తి(పెట్రోల్ బంక్ మూర్తి) తల్లి సీతారాత్నం ఈ నెల 29న దేవుడి గదిలో పూజ చేసింది. అనంతరం కర్పూర బిల్లలు వెలిగించి కుటుంబ సభ్యులకు హారతి ఇస్తుండగా చీరపై పడటంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని అంబులెన్సులో విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందింది.

చీరకు నిప్పంటుకుని..

నరసన్నపేట: మండలంలోని చెన్నాపురంలో రావాడ చిన్నమ్మడు(75) అనే వృద్ధురాలు కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందింది. ఈ మేరకు కుమారుడు రావాడ సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసన్నపేట హెచ్‌సీ దాలినాయుడు కేసు నమోదు చేశారు. దృష్టి లోపంతో ఉన్న వృద్ధురాలు గురువారం ఉదయం 10 గంటల సమయంలో చుట్ట కాల్చుకుంటున్న సందర్భంలో చీరకు నిప్పంటుకుంది. శరీరం, ముఖంపై మంటలు వ్యాపించి తీవ్రంగా గాయపడింది. వెంటనే కుటుంబ సభ్యులు వృద్ధురాలిని నరసన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం రిమ్స్‌కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది.

విద్యుత్ షాక్‌తో యువకుడు..


బెండి మహేష్ (ఫైల్)

గార: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో విద్యుత్ పనులు చేస్తూ కిందపడి గాయాలైన యువకుడు బెండి మహేష్ (23) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం రూరల్ మండలం తండ్యాంవలస పంచాయతీ బెండివానిపేటకు చెందిన మహేష్ ఈ నెల 19న విద్యుత్ ఆర్డీఎస్ఎస్ పనిలో పాల్గొన్నాడు. స్తంభం ఎక్కి ఎల్‌టీ విద్యుత్ వైరు బిగిస్తుండగా హెచ్‌టీ వైరుకు తగలడంతో కిందకి పడిపోయాడు. శరీరంలో కొన్నిచోట్ల కాలిపోగా తలకు గాయమైంది. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించాడు. తండ్రి అప్పన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆర్.జనార్దన తెలిపారు.

వాహనం ఢీకొని మహిళ..


రోడ్డుపై మృతదేహం

జి.సిగడాం: మండలంలోని సంతవురిటి కూడలి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాంకు చెందిన పోలసపల్లి సరోజినికి మతిస్థిమితం బాగాలేదు. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. శనివారం ఉదయం రాజాం-శ్రీకాకుళం ప్రధాన రహదారిలో సంతవురిటి కూడలి వద్ద నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వై.మధుసూదనరావు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పైడి భీమవరంలో గుర్తు తెలియని వ్యక్తి..



రణస్థలం: పైడిభీమవరం జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఇతని వయస్సు సుమారు 70 ఏళ్లు ఉంటుందని, ఢీకొట్టిన వాహనం వివరాలు తెలియలేదని ఎస్సై చిరంజీవి చెప్పారు.

బైక్ చోరీపై ఫిర్యాదు

కాశీబుగ్గ: తన పల్సర్ బైక్ చోరీకి గురైందని మున్సిపాలిటీ ఒకటో వార్డు మొగిలిపాడు గ్రామానికి చెందిన ఎస్.సురేష్ కాశీబుగ్గ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశాడు. ఎప్పట్లాగే శుక్రవారం రాత్రి ఇంటి ముందు బైక్ పార్కింగ్ చేయగా ఉదయం లేచి చూసేసరికి కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సీఐ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


పరుగు పందాలు

ఉత్సాహంగా క్రీడల పోటీలు


జిల్లా స్థాయి క్రీడల పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్, తదితరులు

జయపురం: ఆదివాసీ మహోత్సవాలు కొరాపుట్ పర్వ్-2024 సందర్భంగా శనివారం జయపురం సమితి పూల్‌బెడ ప్రాంతంలోగల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కొరాపుట్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కొరాపుట్ జిల్లా కలెక్టర్ వి.కీర్తి వాసన్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. 100, 200, 400, 800 మీటర్ల పరుగు పందాలు,షాట్‌పుట్, డిస్కోత్రో జావెలిన్, ఈత వంటి పోటీలు జరిగాయి. 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. వారిలో 68 మందిని ఉత్తమ క్రీడాకారులుగా ఎంపిక చేశారు.


ఈతల పోటీలో పాల్గొన్న వారితో కలెక్టర్ తదితరులు


పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

పులి కాదు.. గుర్తు తెలియని జంతువు


పాదముద్రలను గుర్తిస్తున్న అటవీశాఖాధికారులు

- నక్క, హైనా కావచ్చు
- భయపడవద్దని ప్రజలకు అటవీ అధికారుల సూచన

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన, తీర ప్రాంతంలో పెద్ద పులి తిరుగుతోందంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అటవీ శాఖాధికారులు శనివారం వజ్రపుకొత్తూరు, మందస మండలాల్లో పర్యటించారు. ఒంకులూరు, మెట్టూరు, కొండపల్లి, అనకాపల్లి, బహడపల్లి, కొండలోగాం ప్రాంతాల్లో జంతువు సంచరించి అడుగు జాడలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంకులూరు ప్రాంతంలో గుర్తు తెలియని జంతువు పాదముద్రలు గుర్తించామని తెలిపారు. వాటి సైజు 10-11 సెం.మీ. ఉండటంతో హైనా గానీ, నక్క గానీ సంచరించి ఉండవచ్చని చెప్పారు. పెద్ద పులి పాదముద్రలు 14-16 సె.మీ. ఉంటాయని అన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావద్దన్నారు. మరోవైపు, ఉద్దాన,తీర ప్రాంత గ్రామాల్లో అటవీశాఖాధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు పోలయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

బిక్కుబిక్కుమంటున్న..

ఉద్దాన,తీర ప్రాంతం పచ్చని చెట్లతో కొనసీమను తలపించేలా ఉండటంతో పాటు విశాలమైన సముద్ర తీరం ఇక్కడి ప్రత్యేకత. తరచూ ఎలుగుబంట్లు సంచరిస్తూ వరుస దాడులతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంటాయి. ప్రస్తుతం గుర్తు తెలియని జంతువు సంచరించడంతో ప్రజలు ప్రాణభయంతో వణికిపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమకు జంతువుల నుంచి రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

జమచక్రంలో పాదముద్రలు గుర్తింపు

సారవకోట: మండలంలోని జమచక్రం పరిసర ప్రాంతాల్లో పులిని పోలినటువంటి పాదముద్రలను స్థానికులు గుర్తించారు. సచివాలయ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు పాతపట్నం అటవీ శాఖాధికారులకు సమాచారం అందజేశారు. బీట్ అధికారి శివ ఘటనా స్థలాన్ని పరిశీలించి స్థానికులకు అవగాహన కల్పించారు. రాత్రి పూట ఒంటరిగా పొలాల వైపు వెళ్లరాదని సూచించారు.

శతాధిక వృద్ధురాలి మృతి


దూడ కన్నమ్మ(ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొఠారి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు దూడ కన్నమ్మ(115) శనివారం రాత్రి మృతి చెందింది. వృద్ధాప్యంలోనూ తన పని తాను చేసుకుంటూ దృష్టి, వినికిడి లోపం లేకుండా అందరినీ పలకరిస్తూ ఉండే కనకమ్మ కుమారుడి వద్దనే ఉండేది. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మృతి చెంది. ఈ ఏడాది ఆగస్టులో ఆమెకు 115 ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక సర్పంచ్ దుక్క ధనలక్ష్మీ, వైఎస్సార్ సీపీ నాయకుడు దుక్క ఆనంద్‌తో పాటు యువకులు ఆమెను సత్కరించి, ఆమెతో పుట్టిన రోజు కేక్ కట్ చేయించారు.

నేడు బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి సీనియర్స్ పురుషులు, మహిళల బాస్కెట్‌బాల్ జట్ల ఎంపికలు డిసెంబర్ ఒకటో తేదీన నిర్వహిస్తున్నట్టు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానం వేదికగా ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి ఎంపికల ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. ఎలాంటి వయో పరిమితిలేదని, ఆసక్తి కలిగిన క్రీడాకారులంతా హాజరుకావచ్చన్నారు. ఎంపికైన జిల్లా జట్లను డిసెంబర్ 7 నుంచి 10 వరకు పశ్చిమగోదావరి జిల్లా మాటేరులో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్స్ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపిస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు డీఎస్ఏ బాస్కెట్‌బాల్ కోచ్ జి.అర్జున్‌రెడ్డి (99492 91288)ను సంప్రదించాలని కోరారు.

సౌదీలో నరక యాతన


సౌదీలో చిక్కుకున్న జిల్లా యువకులు వీరే

కాశీబుగ్గ: టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలకు చెందిన సుమారు 30 మంది యువకులు సౌదీలో నరకయాతన పడుతున్నారు. ఉపాధి కోసం పొట్టచేత పట్టుకుని సౌదీ వెళ్లిన యువకులు నరకయాతన అనుభవిస్తున్నట్లు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, వజ్రపుకొత్తూరు మండలం పూండిలో ఉన్న కొందరు ఏజెంట్లు వీరి వద్ద నుంచి డబ్బులు తీసుకుని సౌదీ పంపించారు. సౌదీలో ఉన్న కొంబస్ అనే కంపెనీకి ఒప్పందం తీసుకుని అక్కడకు చేరుకున్నారు. అక్కడ రెండు నెలలుగా పనిచేయించుకొని జీతాలు ఇవ్వడం లేదని, నానా ఇబ్బందులు పడుతున్నామని వారు చెబుతున్నారు. నాలుగు రోజులుగా చేతుల్లో డబ్బులు లేక, తమకు రావాల్సిన జీతాలు రాక ఆకలితో అలమటిస్తున్నామని వారు తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలిపారు. కంపెనీ యాజమాన్యాన్ని అడిగితే మీరు ఏం చేసుకుంటారు చేసుకోండి అంటూ హెచ్చరిస్తున్నారని, ఇలా అడిగితే మీరు ఎలా ఇండియా వెళ్తారు అని బెదిరింపులకి పాల్పడుతున్నారని తమను కాపాడాలని వేడుకుంటున్నారు. వీరిని సౌదీ పంపించిన సంస్థలను ప్రశ్నిస్తుంటే పంపించినంత వరకే మా బాధ్యత అనంతరం మాకు సంబంధం లేదని వారు చేతులెత్తేయడంతో వారు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లామని, కానీ ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని బాధితుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకుని తమను ఇండియాకు తిరిగి రప్పించాలని కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన తిలక్

టెక్కలి: జిల్లాకు చెందిన సుమారు 30 మంది వలస కార్మికులు సౌదీలో చిక్కుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ తరఫున సౌదీలో అధికారులతో మాట్లాడి వారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చేలా చూడాలని పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ కోరారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి, పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి సమస్య తీసుకువెళ్లారు. సుమారు 2 నెలలుగా వలస కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్మికులను స్వదేశానికి తీసుకువచ్చే విషయంలో పార్టీ తరఫున చొరవ తీసుకుంటామని విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తెలియజేసినట్లు తిలక్ పేర్కొన్నారు. అవసరమైతే జిల్లా అధ్యక్షుడు కృష్ణదాసుతో కలిసి ఢిల్లీ రావాలని సూచించినట్లు తిలక్ వెల్లడించారు.

నిద్రిస్తున్న మహిళలే టార్గెట్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి. పక్కనే నిందితులతో అధికారులు

- 15 చోరీల్లో హస్తమున్న ముగ్గురు నిందితుల అరెస్టు
- ముప్పై ఒకటిన్నర తులాల బంగారం రికవరీ చేసిన పోలీసులు


పట్టుబడిన బంగారం ఇదే..

శ్రీకాకుళం క్రైమ్: ఒంటరి ఇళ్లల్లో నిద్రిస్తున్న మహిళల గొలుసులే వీరి టార్గెట్.. వారు కనిపించకపోతే తాళాలు వేసిన ఇళ్లల్లో చొరబడి బీరువాలు పగులగొట్టి చోరీ చేయడం.. కుదరకపోతే.. ఏకంగా బీరువాలనే పొలాలకు మోసుకెళ్లి అక్కడ సొత్తును దాచేయడం వీరి చోరీ నైజం.. గతేడాది నుంచి ఇదే తరహాలో 15 చోరీల్లో యాభై ఆరున్నర తులాల బంగారం, 44 తులాల వెండిని జిల్లాలోని పలు ప్రాంతాల్లో అపహరించారు. చివరకు సరుబుజ్జిలి పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుల్లో ఇద్దరు లావేరు మండలం అదపాకకు చెందిన పిన్నింటి సంతోష్, గట్టిమ ఆనంద్ కాగా, మరొకరు విజయనగరం జిల్లా సంతకవిటి మండలం తాలాడ గ్రామానికి చెందిన రాగోలు రాంబాబు. వీరి వద్ద నుంచి ముప్పై ఒకటిన్నర తులాల బంగారం, కొంత నగదు కలిపి మొత్తంగా రూ.33.03 లక్షల సొత్తును స్వాధీనపర్చుకున్నట్లు ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో వెల్లడించారు.

వీడిన చిక్కుముడి..

ఈ ఏడాది ఏప్రిల్ 5న సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ పరిధిలో బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు అందడంతో ఎస్ఐ ఎస్.బాలరాజు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల్లో ఒకరు దొరకడంతో విచారణ చేసిన పోలీసులకు లింకుగా జిల్లాలోని పలు చోరీలు కనిపించాయి. వెంటనే ఎస్పీ ఆదేశాలతో జిల్లా సీసీఎస్ సీఐ వి.సూర్యచంద్రమౌళి ఇన్‌చార్జిగా డీఎస్పీ సిహెచ్ వివేకానంద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.. ఇందులో శ్రీకాకుళం రూరల్ సీఐ సీహెచ్.పైడపునాయుడు, నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు, ఆమదాలవలస సీఐ పి.సత్యనారాయణలు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

అనేక చోరీల్లో...

ఎస్ఐ బాలరాజుకు శనివారం వచ్చిన సమాచారంతో సరుబుజ్జిలి కేంద్రం వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా బస్టాండ్ వద్ద సంతోష్, రాంబాబులు అనుమానాస్పదంగా కనిపించారు. సిబ్బందితో కలిసి అదుపులో తీసుకుని విచారించగా దొంగిలించిన సొత్తును ఒడిశా రాష్ట్రం పర్లాఖిముడిలో అమ్మేందుకు వెళ్తున్నామని చెప్పారు. 2023 నుంచి జిల్లాలోని సరుబుజ్జిలి (1), ఆమదాలవలస (2), బూర్జ (3), పొందూరు (2), ఎచ్చెర్ల (1), నరసన్నపేట (2), జలుమూరు (02), టెక్కలి (1), శ్రీకాకుళం రూరల్ (1) పీఎస్‌ల పరిధిలో మొత్తం 15 చోరీలు చేశామని అంగీకరించారు.

పక్కా ప్లాన్ ప్రకారమే..

రాత్రి సమయాల్లో కారు అద్దెకు బుక్ చేసుకుని ముగ్గురూ చోరీ ప్రాంతానికి వెళ్లి కిలోమీటరు దూరంలో ఆపుతారు. నడుచుకుంటూ వెళ్లి నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు ఆభరణాలు తెంచేసి పారిపోతారు. తాళాలు వేసి వున్న ఇళ్లను వెతుక్కుని పగులగొట్టి లోపలికి ప్రవేశించి బీరువాలో సొత్తు దోచుకుంటారు. ఒక్కోసారి బీరువాలనే పొలాల్లోకి తీసుకెళ్లి చోరీ చేస్తారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పిన్నింటి సంతోష్‌పై 13 పాత కేసులుండగా, రాంబాబుపై ఏడు కేసులున్నాయి. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

ప్రత్యేక నిఘా..

ఇటీవల జరుగుతున్న ప్రతీ చోరీలోనూ పాత నేరస్తులు ప్రమేయం ఉండటంతో సర్వైలెన్స్ పెట్టామని, సస్పెక్ట్ షీట్స్ కూడా ఓపెన్ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఇకపై పెట్రోలింగ్ మొబైల్‌పార్టీలో కారులే కాకుండా టూవీలర్లను ప్రవేశపెట్టే యోచనలో ఉన్నామని చెప్పారు. ప్రస్తుతానికి 900 సీసీ కెమెరాలున్నాయని, పనిచేయని వాటికి మరమ్మతులు చేయిస్తున్నామని, అదనంగా కొత్తవి కూడా పెడతామని తెలిపారు.

బృంద సభ్యులకు ప్రశంసలు..

డీఎస్పీ వివేకానంద ఆధ్వర్యంలోని సీఐల బృందాల్లోని సభ్యులను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. వీరిలో ఎస్ఐలు బాలరాజు, దుర్గాప్రసాద్, కృష్ణప్రసాద్, మధుసూధనరావు, కానిస్టేబుళ్లు ఎన్.విజయ్‌కుమార్, శ్యామసుందరరావు, రాజు, భాస్కరరావు, శ్రీను, సురేష్, హరీష్ ఉన్నారు.

బెల్టుషాపులు పెడితే చర్యలు


మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంతబొమ్మాళి: గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉన్నా, బెల్ట్ షాపుల వేలం వేసినా సొంతపార్టీ నాయకులైనా, కార్యకర్తలైనా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర నుంచి సున్నాపల్లి వరకు డీపీఎం రోడ్డు అత్యవసర మరమ్మతు పనులకు గాను రూ.70లక్షల నిధులతో లక్కీవలస వద్ద శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఎన్ని సమస్యల్లో ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేరుస్తామని స్పష్టం చేశారు. వ్యవస్థలను గత ప్రభుత్వం చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, 'డైరెక్ట్‌గా డబ్బులు ఇచ్చాను. ప్రజల అకౌంట్లో డబ్బులు వేశానన్న మాట తప్పు' అని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను చూస్తుంటే నిద్ర పట్టడం లేదన్నారు. వలంటీర్ల కంటే ముందే పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మూల పేట పోర్టుకు అనుబంధంగా 8 ఎకరాల్లో అనేక పరిశ్రమలు, టూరిజం పార్కులు, ఇతర సంస్థలు వస్తాయని, దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. విద్యుత్ చార్జీల పెంపు గత ప్రభుత్వ నిర్వాకమేనన్నారు. అంతకు ముందు బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తి, మాజీ పీఏఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీ సీహెచ్ ధర్మార్జునరెడ్డి, దేశం నేతలు అట్టాడ రాంప్రసాద్, జీరు భీమారావు, సూరాడ ధనరాజు, కర్రి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హనీ ట్రాప్ కేసులో.. ప్రధాన ముఠా సభ్యుడు అరెస్ట్



- జాయ్ జమీమా వెనుక ఉన్నది జిల్లాకు చెందిన వేణుభాస్కరరెడ్డి
- ఇద్దరి మధ్య భారీగా నగదు లావాదేవీలు

విశాఖ సిటీ: హనీ ట్రాప్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ధనికులు, వ్యాపారవేత్తలు, వివాహమైన వారికి వల వేసి ప్రేమాయణం నడిపి బ్లాక్‌మెయిల్ చేసి రూ.లక్షలు కాజేసిన జాయ్ జమీమా వెనుక ఉన్న ప్రధాన ముఠా సభ్యుడు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన వేణుభాస్కర్‌రెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్ట్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జాయ్ జమీమాతో సహజీవనం చేసే వేణుభాస్కర్‌రెడ్డి వెనకుండి బాధితులపై దాడులు, హత్యాయత్నం చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు విచారణలో నిర్ధారణైంది. వివరాల్లోకి వెళితే.. జాయ్ జమీమా అనే మహిళ విశాఖ నగరంలో పలువురు బడాబాబులకు వలపు వల విసిరి, వారితో సన్నిహితంగా ఉన్న ఫొటోలతో బ్లాక్‌మెయిల్ చేసి రూ.లక్షలు కాజేసింది. డబ్బు కోసం కొంత మందిపై దాడులు, హత్యాయత్నాలు కూడా చేసింది. ఆమె ట్రాప్‌లో చిక్కిన ఒక బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సినిమా తరహాలో మత్తు మందు ఇచ్చి బాధితులను లొంగదీసుకొని వీడియోలు తీసి బెదిరింపులకు దిగిన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఆమెను అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఆమె అరెస్టు తరువాత వరుసగా బాధితులు బయటకు వచ్చి నగరంలో పలు పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేశారు.

కీలక సూత్రధారి కోసం ప్రత్యేక బృందాలు..

పోలీసుల విచారణకు జాయ్ జమీమా కనీసం సహకరించకపోగా తిరిగి వారిపైనే బెదిరింపులకు దిగింది. ఒక మహిళ ఇంత మందిని మోసం చేయడం, దాడులు చేయడం వెనుక ఉన్న వారి కోసం పోలీసులు నిఘా పెట్టారు. కొంతమంది బాధితులపై దాడులు చేసిన క్రమంలో ఆమెతో పాటు ఆమె స్నేహితుడు కూడా ఉన్నట్లు పలువురు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిచ్చిన సమాచారంతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఆమె కాల్ డేటా, బ్యాంక్ లావాదేవీలు, ఇతర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టారు. ఇందులో లభించిన సమాచారంతో పోలీసులు ఆమె స్నేహితుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఈ కేసు రాజకీయ, సామాజికవర్గ రంగు పులుముకుంది. మాజీ మంత్రి హర్షకుమార్ నేరుగా విశాఖకు వచ్చి జాయ్ జమీమా కేసులో పోలీసులపై ఆరోపణలు సైతం చేశారు. దీంతో పోలీసులు ఈ కేసులో మరింత స్పీడ్ పెంచారు.

పోలీసులకు చిక్కిన కీలక సభ్యుడు

ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జాయ్ జమీమా వెనుక ఉన్నది శ్రీకాకుళం జిల్లాకు చెందిన వేణుభాస్కర్‌రెడ్డి అని గుర్తించారు. జమీమా, వేణుభాస్కర్‌ల మధ్య జరిగిన నగదు లావాదేవీల సాక్ష్యాలను సైతం సేకరించారు. మద్దిలపాలెం ప్రాంతంలో ఉండే ఒక వ్యక్తిని కూడా మత్తులోకి దించి, బెదిరించి హత్యాయత్నం చేసి భారీగా మొత్తంలో నగదు కాజేసినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. వేణుభాస్కర్‌రెడ్డి కూడా పలు కేసుల్లో ముద్దాయిగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్నట్లు గుర్తించారు. దీంతో ప్రత్యేక బృందాలతో గాలించిన పోలీసులకు వేణుభాస్కర్‌రెడ్డి ఎన్ఏడీ కొత్తరోడ్ వద్దే పట్టుబడ్డాడు. దీంతో శనివారం అతడిని అరెస్టు చేశారు. కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

క్లుప్తంగా

14న జాతీయ లోక్ అదాలత్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి బి.సాయికల్యాణ్‌చక్రవర్తి

విజయనగరం : జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 14న నిర్వహించనున్నట్టు జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి.సాయి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఉన్న న్యాయ మూర్తులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద బీమా కేసులు, బ్యాంకు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మనీ కేసులు, ప్రామిసరీ నోట్ కేసులు, ఎల క్ట్రిసిటీ కేసులు, ఎక్సైజ్ కేసులు, ల్యాండ్ కేసులు, కుటుంబ తగాదాలు, వాటర్ కేసులు, మున్సిపా లిటీ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు, ఇరు పార్టీల అనుమతితో రాజీ మార్గంలో శాశ్వత పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. కాన్ఫరెన్స్‌లో అద నపు జిల్లా న్యాయమూర్తులు ఎం.మీనాదేవి, అప్పలస్వామి, సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టీవీ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెయిట్‌లిఫ్టింగ్‌లో కల్యాణికి స్వర్ణ పతకం



స్వర్ణ పతకం సాధించిన రేణుక కల్యాణిని అభినందిస్తున్న అధ్యాపక సిబ్బంది

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడి ఎస్‌డీ ఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన సాకేటి రేణుక కల్యాణి జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ మరియు పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణ పతకం కైవసం చేసుకుంది. ఇటీ వల పంజాబ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొన్న రేణుక కల్యాణి తన ప్రతిభను కనబ రిచి స్వర్ణ పతకం సాధించింది. కళాశాలలో కం ప్యూటర్ సైన్స్ విభాగంలో ద్వితీయ సంవ త్సరం చదువుతూ ఎన్‌సీసీ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందుతూ క్రీడా పోటీల్లో అసాధారణ ప్రతిభను కనబరిచింది. కళాశాలకు చెందిన మరో విద్యార్థి జమ్ము నితీష్‌కుమార్ నవంబర్ 28, 29 తేదీలలో విశాఖపట్నం ఆంధ్ర యూని వర్సిటీలో జరిగిన ఖో ఖో పోటీల్లో ఆంధ్ర యూనివర్సిటీ జట్టుకు ఎంపిక అయ్యాడు. డిసెంబర్ 27 – 31 తేదీల మధ్య తిరువూ రులో జరగనున్న ఖో ఖో పోటీలలో ఆంధ్ర యూనివర్సిటీ జట్టు తరపున నితీష్ పాల్గొం టాడు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ బి.రవి, అధ్యాపకుడు సురేష్‌కుమార్, పీడీ కిరణ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

'సంకల్పం'తో మాదక ద్రవ్యాలను తరిమికొడదాం..

నెల్లిమర్ల: మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్ర భావాలను యువతకు వివరించి వాటిని సమా జం నుంచి తరిమికొడదామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలపై పోరాటం చేసేందుకు ఎస్పీ వకుల్ జిందల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సం కల్పం కార్యక్రమాన్ని నెల్లిమర్ల మహారాజ ఇని స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(మిమ్స్) కళా శాలలో శనివారం నిర్వహించారు. ఇందులో హోం మంత్రి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రేపటి తరం విద్యార్థులేనని, వారిని సన్మార్గంలో నడిపించేందుకు ఎస్పీ జిం దల్ చేపట్టిన సంకల్పం కార్యక్రమం అభినం దనీయమన్నారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్య రహితం చేయాలన్న ఉద్దేశంతో డీజీ స్థాయి పోలీసు అధికారి పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఈగల్ పేరిట పోలీసు శాఖ ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ప్రారంభించిందన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు 1972 టోల్‌ఫ్రీ నంబ రును కూడా ఏర్పాటు చేశామన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. డ్రగ్స్ ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇనిస్టి ట్యూట్స్‌గా తమ విద్యా సంస్థలను నడిపేం దుకు కళాశాలల యాజమాన్యాలు చర్యలు చేప ట్టాలన్నారు. చదువును ఎంజాయ్ చేస్తూ ఉం డాలని, అలా చేయడం వల్ల ఒత్తిడికి దూరంగా ఉండొచ్చన్నారు. భవిష్యత్‌లో ఉత్తమ వైద్యులుగా ఎదగాలని ప్రజలకు మంచి సేవలు అందించాలని వైద్య విద్యార్థులను కోరారు. రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమ యాన్ని విజ్ఞానం పెంపొందించేందుకు విని యోగించుకోవాలన్నారు. యాంటీ డ్రగ్స్ కమి టీలు కళాశాలల్లో ఏర్పాటు చేసి డ్రగ్స్ నియం త్రణకు కృషి చేయాలన్నారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు తమ వంతు సహకారం పోలీసు శాఖకు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ డ్రగ్స్ నియం త్రణ సమాజానికి సవాల్‌గా మారిందన్నారు. ఇప్పటికే జిల్లా పోలీసు శాఖ సంకల్పం కార్యక్రమాన్ని 350 కళాశాలల్లో నిర్వహించి 35 వేల మంది విద్యార్థులను, మరో 900కు పైగా అవగాహన సదస్సులు చేపట్టి 80 వేల మం దిని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చైతన్యపరిచామన్నారు. డ్రగ్స్ తీవ్రమైన నేరమని అన్నారు. అనంతరం హోంమంత్రి అనిత మిమ్స్ కళాశాల యాజమాన్యానికి డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించిన కళాశాలగా ధ్రువప రుస్తూ సర్టిఫికెట్‌ను కళాశాల డీన్ డాక్టర్ సీహెచ్ లక్ష్మీకుమార్‌కు అందజేశారు.

మహమ్మారితో తస్మాత్..



- నేడు వరల్డ్ ఎయిడ్స్ డే
- హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన అవసరం
- జిల్లాలో తగ్గుతున్న ఎయిడ్స్ వ్యాప్తి
- 2023లో 372 కేసులు
- 2024లో 204 కేసులు
- ఏఆర్‌టీ కేంద్రంలో ప్రస్తుతం మందులు వాడుతున్న వారు 6,448 మంది



ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో హెచ్ఐవీ పరీక్ష చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్

విజయనగరం ఫోర్ట్: హెచ్ఐవీ శరీరానికి సోకితే జీవి తాంతం మందులు వాడాల్సిందే. మందులు ఆపితే రోగ నిరోధక శక్తి క్షీణించి మరణానికి దారి తీస్తుం ది. కాబట్టి ఈ వైరస్ వ్యాప్తి పట్ల అత్యంత అప్రమ త్తంగా ఉండాలి. అవగాహన కూడా అవసరం. గతంలో హెచ్ఐవీ సోకిన వారి పట్ల తోటివారు వివక్ష చూపేవారు. ఇప్పుడు వివక్ష చాలా వరకు తగ్గింది. ప్రజల్లో దీనిపై విస్తృతమైన అవగాహన పెరగడంతో ఈ పరిస్థితి మారింది. ఇంకా అవగా హన పెరగాల్సి ఉంది. కొందరు ఇప్పటికీ హెచ్ఐవీ బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిస కావడంతో ఎక్కువగా హెచ్ఐవీ బారిన పడుతున్నారు. వీరిలో 35 ఏళ్లలోపు వారే ఎక్కువగా ఉండడం ఆందోళన కల్గిస్తున్న అంశం. ఈ పరిస్థితుల్లో నేడు వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా సాక్షి పాఠకులకు అందిస్తున్న ప్రత్యేక కథనం. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని తొలిత 1998లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఏటా నిర్వహిస్తు న్నారు. హెచ్ఐవీ – ఎయిడ్స్ వ్యాధి ఉందని తెలిస్తే ఒకప్పుడు భయాందోళనలకు గురయ్యేవారు. రోగి పట్ల తీవ్రమైన వివక్ష ఉండేది. కనీసం ఆ వ్యక్తితో మాట్లాడడానికి, పక్కన కూర్చోడానికి కూడా తోటి వారు ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం ఈ విషయం లో కొంత వరకు మార్పు వచ్చింది. ఇంకా రావాల్సి ఉంది.

జిల్లాలో చికిత్స సౌకర్యాలు ఇలా..

సమగ్ర సలహా పరీక్ష కేంద్రాలు (ఐసీటీసీ)లు – 14 ఉన్నాయి. ఫెసిలిటి ఇంటిగ్రేటెడ్ ఐసీటీసీలు (పీహెచ్‌సీల్లో) 91 ఉన్నాయి. ప్రైవేటు ఆస్ప త్రుల్లో ఐసీటీసీలు 20 ఉన్నాయి. రక్తసేకరణ, రవాణ వాహనం ఒకటి ఉంది. రక్తనిధి కేం ద్రాలు 9, రక్త నిల్వ కేంద్రాలు 9 ఉన్నాయి. సుఖ వ్యాధుల చికిత్స కేంద్రాలు 2 ఉన్నాయి. ఏఆ ర్‌టీ కేంద్రాలు 2 ఉన్నాయి. ఏఆర్‌టీ ప్లస్ కేం ద్రాలు 7 ఉన్నాయి. హెచ్ఐవీపై పని చేసే స్వచ్ఛంద సంస్థలు 7 ఉన్నాయి.

13,644 మంది హెచ్ఐవీ రోగులు

జిల్లాలో 2008 నుంచి ఈ ఏడాది అక్టోబర్ నెలఖారు నాటికి 13,644 మంది హెచ్ఐవీ రోగులు నమోదయ్యారు. వీరిలో పురుషులు 6,754 మంది, మహిళలు 6,381 మంది, పిల్లలు 509 మంది ఉన్నారు. ఏఆర్‌టీ కేంద్రం లో రిజిస్టర్ అయిన వారు 6,448 మంది. వీరిలో పురుషులు 2,650 మంది, మహిళలు 3,528 మంది, పిల్లలు 270 మంది ఉన్నారు.

2009 నుంచి 2024 అక్టోబర్ వరకు సాధారణ, గర్భిణులకు నిర్వహించిన వైద్య పరీక్షలు, హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారి వివరాలు

సంవత్సరం	హెచ్ఐవీ పరీక్షలు	హెచ్ఐవీ రోగులు
2009–10	39,094	1818
2010–11	47,094	1683
2011–12	52,070	1200
2012–13	47,412	1060
2013–14	56,920	873
2014–15	63,022	871
2015–16	67,572	814
2016–17	73,317	701
2017–18	73,360	633
2018–19	80,343	648
2019–20	75,910	616
2020–21	41,943	329
2021–22	73,916	403
2022–23	90,231	495
2023–24	71,758	372
2024–25	42,389	204

2024లో 204 కొత్త కేసులు

2023 – 24లో 71,758 మందిని పరీక్షించగా 372 కేసులు నమోదయ్యాయి. 40,432 మంది గర్భిణులను పరీక్షించగా ఆరుగురు గర్భిణులకు హెచ్ఐవీ ఉన్నట్టు నిర్ధారణ అయింది. 2024 అక్టోబర్ నెలఖారు నాటికి 42,389 మందిని పరీక్షించగా 204 కొత్త కేసులు నమోదయ్యాయి. 20,191 మంది గర్భిణులను పరీక్షించగా 9 మందికి హెచ్ఐవీ ఉన్నట్టు నిర్ధారణ అయింది.



హెచ్ఐవీపై కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న కౌన్సిలర్

సంవత్సరం	గర్భిణులు	హెచ్ఐవీ సోకిన వారు
2009–19	40,138	149
2010–11	47,227	101
2011–12	49,603	64
2012–13	41,976	47
2013–14	45,038	61
2014–15	51,369	41
2015–16	48,159	35
2016–17	50,366	30
2017–18	60,686	29
2018–19	54,952	29
2019–20	51,853	32
2020–21	13,807	14
2021–22	53,575	21
2022–23	61131	19
2023–24	40,432	06
2024–25	20,191	09

అవగాహన పెరిగింది

హెచ్ఐవీపై ప్రజల్లో అవగాహన పెరిగింది. దీనిపై కళాజాత బృందాలు ద్వారా అవగాహన కార్యక్ర మాలు విస్తృతంగా చేపట్టాం. హెచ్ఐవీ నిర్మూల నకు ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందిం చాలి. సత్ప్రవర్తన కల్గి ఉండడం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టవచ్చు.

– డాక్టర్ కె.రాణి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి



ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- పురుగులు మందు తాగిన ప్రియుడు, ప్రియురాలు
- ఆస్పత్రిలో ప్రియుడు మృతి
- చికిత్స పొందుతున్న ప్రియురాలు



మృతి చెందిన శీర పైడిరాజు



వైద్య సేవలు పొందుతున్న రామలక్ష్మి

గజపతినగరం : వివాహేతర సంబంధం ఇద్దరిని ఆత్మహత్యకు పురిగొల్పింది. ఇందులో ప్రియుడు ప్రాణం కోల్పోగా... ప్రియురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళ్తే.. గజపతినగరం మండలం మరుపల్లి గ్రామా నికి చెందిన శీర పైడిరాజు(31)కు కొత్తవలస మండ లానికి చెందిన బొబ్బిలి ఆదిలక్ష్మితో మూడేళ్ల కిం దట వివాహమైంది. వీరి దాంపత్య జీవితంలో సం తానం కలగలేదు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన వివాహిత సబుకు రామలక్ష్మితో పైడిరా జుకు ఎనిమిది నెలల కిందట పరిచయం ఏర్పడిం ది. అది వివాహేతర సంబంధానికి దారితీసింది. పైడిరాజు పురిటిపెంట సమీపంలో ఆటోను నడు పుతూ జీవనం సాగిస్తుంటాడు. ఈ క్రమంలో శుక్ర వారం సాయంత్రం పురిటిపెంట రైల్వే గేటు వద్ద వీరిద్దరూ కలిసి మాట్లాడుకున్నారు. ఏం జరిగిందో తెలియదుగాని ఇద్దరి మధ్య మాటమాట పెరిగి పురుగుల మందు సేవించి అక్కడి పడిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరినీ విజయనగరం మహారాజ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విష మించి పైడిరాజు శనివారం మృతి చెందినట్టు తెలి పారు. రామలక్ష్మి వైద్య సేవలు పొందుతున్నట్టు చెప్పారు. మృతుడి తండ్రి శీర అప్పలనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రామలక్ష్మికి కూడా ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ప్రపంచ పోటీల్లో కోచ్‌గా మనోడే..



కోచ్‌గా ఎంపికైన కంది హేమంత్

చీపురుపల్లి: క్రీడలపై ఆ కుర్రాడికి ఉన్న ఆసక్తి ఆకాశంలో పోరాటం సాగించే సైనిక విభాగం(ఎ యిర్‌ఫోర్స్)లో ఉద్యోగాన్ని సాధించే వరకు తీసుకువెళ్లింది. భారత వైమానిక దళం లో ఉద్యోగం చేస్తూనే ఇంకా ఏదో సాధించాలనే తపనతో క్రీడల్లో తన సామర్థ్యం చూపిస్తూ వచ్చాడు. క్రీడల్లో మనోడికి ఉన్న సామర్థ్యం చూసిన ఎయిర్‌ఫోర్స్ విభాగంలో ఉన్నత స్థాయి అధికారులు సైతం సహకారాన్ని అందిం చారు. అవన్నీ కలిసొచ్చి ఎక్కడో చీపురుపల్లి వంటి ప్రాంతంలో జన్మించి అంతర్జాతీయ స్థాయిలో జరిగే చాంపియన్‌షిప్ పోటీల్లో రన్నిం గ్ విభాగంలో భారతదేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులకు కోచ్‌గా ఎదిగినంత స్థాయికి చేరుకున్నాడు. ఆయనే పట్టణంలోని కొత్తగరివిడికి చెందిన కంది హేమంత్.

డిసెంబర్ 7నుంచి ప్రపంచ చాంపియన్‌షిప్

ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అల్ట్రా రన్న ర్స్(ఐఏయూ) ఆధ్వర్యంలో బెంగళూరులో డిసెంబర్ 7 నుంచి 32వ ప్రపంచ చాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. దాదాపు 50 నుం చి 60 దేశాలకు చెందిన క్రీడాకారులు ఈ చాంపి యన్‌షిప్‌లో పాల్గొంటారు. ఈ పోటీల్లో 100 కి.మీ అల్ట్రా రన్నింగ్ విభాగంలో భారతదేశం నుంచి ఏడుగురు క్రీడాకారులు పాల్గొన నున్నారు. అందులో ముగ్గురు ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగులు కావడం గమనార్హం. అయితే ఆ ముగ్గురు ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగులకు హేమంత్ కోచ్‌గా సపోర్ట్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిం చనున్నాడు. ఇప్పటికే గత రెండు నెలలుగా బెం గళూరులో వారికి శిక్షణ కూడా ఇస్తున్నాడు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



ఆల్ రౌండర్‌గా నిలిచిన ఏఆర్ విభాగానికి ట్రోఫీ అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

విజయనగరం క్రైమ్: జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన 31వ వార్షిక జిల్లా పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ఘనంగా ముగిసాయి. కార్యక్రమానికి కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేత లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేని విధు లతో ఎన్నడూ ఖాళీ లేకున్నా మానసిక, శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం పొంది, నూతనోత్సాహం తో విధులకు పునరంకితులయ్యేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు ఎంతో ఉత్సాహంతో ఉద్యోగులు పాల్గొన్నా రన్నారు. మానసిక, శారీరక సామర్థ్యానికి మన జీవన విధానంలో క్రీడలను ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. పోటీల్లో ఆర్మ్‌డ్ రిజర్వు విభాగం ఆల్‌రౌండర్‌గా నిలిచింది. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వాని తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డీఎస్పీలు, సీఐలు, సిబ్బం ది పాల్గొన్నారు.

ఇసుక వేలంపాట



ఇసుక వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

డెంకాడ: వివిధ దాడుల్లో సీజ్ చేసిన ఇసుకను శనివారం వేలంవేయగా.. 37,500 రూపాయ లకు ఎస్. సత్తిబాబు అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు ఎస్సై ఎ. సన్యాసినాయుడు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు డెంకాడ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఉన్న 103,25 యూని ట్ల ఇసుకను తహసీల్దార్ పద్మావతి ఆధ్వర్యం లో వేలంపాట నిర్వహించినట్లు చెప్పారు. నగ దును ప్రభుత్వ ఖజానాకు జమ చేయనున్నట్లు తెలిపారు.

కమ్యూనికేషన్‌ను పెంపొందించుకోవాలి

- జీఎస్టీ అండ్ కస్టమ్స్ కమిషనర్ రవికిరణ్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జీఎస్టీ అండ్ కస్టమ్స్ కమిషనర్ రవికిరణ్

నెల్లిమర్ల రూరల్: విద్యార్థులు కమ్యూనికేషన్‌ను పెంపొందించుకోవాలని జీఎస్టీ అండ్ కస్టమ్స్ కమి షనర్ ఈదర రవికిరణ్ అన్నారు. మండలంలోని టెక్కలి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన యూజింగ్ టెక్నాలజీ, ఏఐ ఫర్ ఎఫెక్టివ్ లెర్నింగ్ అనే అంశాలపై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం కాదని లెర్నింగ్ ఎం తో అవసరమన్నారు. ప్రతి ఒక్కరికి కమ్యూనికేషన్, క్రియేటీవిటీ, కాన్ఫిడెన్స్, క్రిటికల్ థింకింగ్ అవసర మన్నారు. ఏదైనా అంశం గురించి తెలుసుకోవాలం టే ఇంటర్నెట్, చాట్, జీపీటీ చాలా ఉపయోగపడు తుందన్నారు. ప్రకృతిని నేడు కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రకృతిని నాశనం చేయడం వలన విపత్తులు సంభ విస్తున్నాయన్నారు. ఐక్యూఏసీ ప్రొఫెసర్ ఎంఎల్ ఎస్ ఆచార్యులు, స్కిల్స్ డీన్లు అనిల్‌కుమార్, ఆసిఫ్, దేవికారిణి, బీటెక్, బీబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి రైతు మృతి



నల్ల అప్పలనాయుడు మృతదేహం

రామభద్రపురం: విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన నాయుడువలస పంచాయతీ కె.పాలవలస గ్రామంలోని ఓ పొలంలో శని వారం చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాలు.. బాడంగి మండలం గజరాయ నివలసకు చెందిన నల్ల అప్పల నాయుడు (58)కు రామభద్రపురం మండలం కొం డపాలవలసలో పొలం ఉంది. ఆ పొలంలో సాగు చేస్తున్న కూరగాయల పంటకు యూరియా వేసేం దుకు శనివారం మధ్యాహ్నం ఒంటి గంట సమ యంలో భార్య సరోజినితో కలిసి అప్పలనాయుడు వెళ్లాడు. యూరియాను మొక్కలకు వేసి చేతులు కడుక్కోవడానికి నీరు లేక తన పంపు షెడ్‌లో మోటారు వేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మోటారు స్విచ్ వేస్తూ విద్యుత్ షాక్‌కు గురై అక్కడ కింద పడిపోయాడు. గమనించిన భార్య వెళ్లి లేపగా అప్పటికే మృతి చెందాడు. అప్పటి వరకు కలిసి పని చేసిన భర్త కళ్లముందే విగతజీవిగా మారడంతో భార్య సరోజిని బోరున విలపించింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వి.ప్రసాదరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..



మహేష్ (ఫైల్)

రామభద్రపురం: తునిలో నవంబరు 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి విశాఖ కేజీ హెచ్‌లో చికిత్స పొందు తున్న అంపావిల్లి మహేష్ శనివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివ రాలు.. మండలంలోని కొండకెంగువ గ్రామానికి చెందిన అంపావిల్లి మహేష్, బండారు చైతన్య కలిసి ద్విచక్ర వాహనంపై ద్వారపూడిలో అయ్య ప్పస్వామి దర్శనానికి వెళ్లారు. ఆ రాత్రి 9.30 గం టల సమయంలో తుని వద్ద ఎదురుగా వస్తున్న కారు బలంగా వీరి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో మహేష్ తలకు బలమైన గాయం కాగా చైతన్యకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అక్కడ స్థానికులు ప్రథమ చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలిం చారు. అక్కడ మహేష్(31) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో భార్య రోదనలు మిన్నంటాయి.

చికిత్స పొందుతూ మరో వ్యక్తి..

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి జంక్షన్ వద్ద శుక్ర వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వల్లంపూడి ఎస్ఐ బి.దేవి తెలిపిన వివరా లు.. కె.కోటపాడు మండలం కొరువాడ గ్రామానికి చెందిన పింగంపల్లి రాము(57) వేపాడ మండలం కుమ్మపల్లి జంక్షన్‌లో ఉండగా కొత్తవలస నుంచి వస్తున్న ద్విచక్ర వాహనచోదకుడు బస్సును ఓవర్ టాయక్ చేస్తూ రామును ఢీకొట్టాడు. దీంతో రాము తీవ్రంగా గాయపడ్డాడు. రామును విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి భార్య సింగంపల్లి కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృ తుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.



కారులోనే మృతి చెందిన యువకులు

అందరూ 30 ఏళ్ల వయస్సు లోపువారే. భవిష్యత్తుపై ఎన్నో ఆశలతో బతుకుతున్నవారు. ఆమెరికా నుంచి వస్తున్న మేనమామను తీసు కొచ్చేందుకు వెళ్తూ ఒకరు.. పరీక్ష రాసేందుకు వెళ్తున్న భార్య, తోడుగా వెళ్తున్న భర్త.. పొట్టకూటికోసం పనిచేసే డ్రైవర్.. అందరి ప్రాణాలను రోడ్డు ప్రమాదం గాలిలో కలిపేసింది. వారి కుటుంబాలకు కన్నీటిశో కాన్ని మిగిల్చింది.

- పోలిపల్లివద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం
- అదుపు తప్పి డివైడర్‌ను దాటి లారీని ఢీకొట్టిన కారు
- నలుగురు దుర్మరణం
- మృతులంతా శ్రీకాకుళం నగర వాసులే..

భోగాపురం/శ్రీకాకుళం క్రైమ్:

విజయనగరం జిల్లా భోగాపురం మం డలం పోలిపల్లి జాతీయ రహదారి వద్ద శనివారం ఉదయం 8:12 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం నగరానికి చెం దిన నలుగురు దుర్మరణం చెందారు. ఫార్చ్యూ నర్ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు అవతలి వైపు ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో శ్రీకాకుళం నగరానికి చెందిన గవిడి కౌశిక్ (27), వడ్డి అభినవ్ (27), అతని భార్య మణిమాల (24)తో పాటు కారు డ్రైవర్ ఎం.జయేష్(20) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం నాలుగంటే నాలుగే క్షణాల్లో జరిగిపోయింది. ఫ్రంట్ బోనెట్ పై నుండే గ్లాస్, ఇంజిన్‌లే కాక స్పీడోమీటర్ రీడింగ్ ముక్క ముక్కలైందంటే ప్రమాదం ఏ స్థాయిలో జరిగిం దో అర్థం చేసుకోవచ్చు.

● మేనమామ కోసం..

మృతుల్లో ఒకరైన గవిడి కౌశిక్ శ్రీకాకుళంలోని ఇందిరా జ్యుయలర్స్ యజమాని గవిడి వాసు దేవ్ కుమారుడు. బంగారు వ్యాపారి లంక బావాజీ నాయుడుకి మనుమడు. నాయుడు జ్యుయలర్స్ యజమాని లంక గాంధీ పెద్ద కుమార్తె నిహారికతో కౌశిక్‌కు 2023లో వివా హమైంది. ఈ జంటకు ఇంకా పిల్లలు లేరు. కౌశిక్ పిన్ని కుమారుడికి ఈ మధ్యనే వివాహం నిశ్చయమైంది. ఈ శుభ కార్యానికి హాజరు కావ డానికి కౌశిక్ మేనమామ బాలాజీ అమెరికా నుం చి శనివారం రానున్నారు. ఆయనను రిసీవ్ చేసు కోవడం కోసమే కౌశిక్ తన మామ గాంధీ కారులో విశాఖ బయలుదేరారు.

● పరీక్ష రాసేందుకు..

శ్రీకాకుళంలోనే లియో మెడికల్ ల్యాబ్ సెంటర్ నడుపుతున్న మన్మథరావు పెద్ద కుమారుడు వడ్డి అభినవ్ కౌశిక్‌కు మంచి స్నేహితుడు. అభినవ్‌కు నాలుగేళ్ల కిందట హిరమండలానికి చెందిన మణిమాలతో వివాహమైంది. వీరికి రెండేళ్ల బాబు మమకార్ ఉన్నాడు. మణిమాల బ్యాంక్ ఎగ్జామ్ కోసం ప్రిపేరవుతున్నారు. ఆమెకు శని వారం విశాఖలో పరీక్ష ఉంది. దీంతో భార్యాభ ర్తలు కౌశిక్‌తో కలిసి కారులో విశాఖ వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. గురువారమే అభినవ్ పుట్టిన రోజు కూడా జరిగింది.

● జయేష్ డ్రైవర్‌గా..

ఏడాది కిందటే లంక గాంధీ ఫార్చ్యూనర్ కారు తీసుకున్నారు. అప్పటి నుంచి ఎం.జయేష్ డ్రైవ ర్‌గా పనిచేస్తున్నాడు. అతనితో కలిసే కౌశిక్, అభినవ్, మణిమాల విశాఖ బయల్దేరారు. జయేష్ తండ్రి మరణించడంతో తల్లి, చెల్లితో కలిసి శ్రీకాకుళానికి అనుసరించి ఉన్న కుశాలపు రంలో ఉంటున్నారు. వీరి స్థిర నివాసం కృష్ణా పార్కు వద్ద సున్నపువీధి. తల్లి టీకొట్టు నడుపు తుండగా జయేష్‌కు డ్రైవింగ్ రావడంతో స్థానిక ట్రావెల్స్‌లో కొన్నాళ్లు పనిచేసి ఇటీవలే గాంధీ వద్ద డ్రైవర్‌గా చేరారు. జయేష్ చనిపోవడంతో ఇప్పుడు వారి కుటుంబానికి ఆధారం పోయింది.

● ప్రమాదం జరిగిందిలా..?

శనివారం ఉదయం వీరు కారులో విశాఖ బయ ల్దేరారు. అప్పటికే చినుకులు పడుతుండడంతో రోడ్డు తడిగా ఉంది. నాతవలస టోల్‌గేట్ దాటిన తర్వాత సుందరపేట వద్ద కారు నిలిపి టీ తాగారు. టీ తాగి బయల్దేరిన నిమిషాల వ్యవ ధిలోనే భోగాపురం మండలం పోలిపల్లి సమీ పంలోని పెట్రోల్ బంక్ వద్ద కారు ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వచ్చే రహదారిపైకి దూసు కెళ్లింది. అదే సమయంలో విశాఖపట్నం నుంచి వస్తున్న లారీ కారును బలంగా ఢీకొట్టడంతో రెప్పపాటులో ఘోర ప్రమాదం చోటుచేసుకుం ది. ఆ ప్రదేశమంతా హాహాకారాలతో నిండి పోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృ తదేహాలను పోస్టుమార్టం నిమిత్తం విజయన గరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కౌశిక్ బాబాయ్ శ్రీనివాస రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ ఎస్.వి.ప్రభాకర్ తెలి పారు.

● మూడేళ్ల కిందట...

పోలిపల్లి వద్ద జాతీయ రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. మూడేళ్ల కిందట ఇదే ప్రాంతం వద్ద తీర్థయాత్ర బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. అదే సమయంలో వెనకాలే వచ్చిన మరో వాహనం బస్సును ఢీకొట్ట డంతో 39 మంది యాత్రికుల్లో ముగ్గురు దుర్మ రణం చెందారు. 12 మందికి గాయాలయ్యాయి. ఆ ఘటన మరచిపోకముందే మళ్లీ రోడ్డు ప్రమాదంలో అదే స్థలంలో నలుగురు మృతిచెం దారంటూ స్థానికులు విచారం వ్యక్తంచేస్తున్నారు.